మట్టి నుండి వచ్చిన ఈ శరీరము మట్టి లోనే కలవాలి
స్వామి నీవిచ్చిన ఈ ఆత్మా తిరిగి నీ చెంతకు చేరాలి

1. నీకే నే స్వంతం నీవే నా సర్వం నీ దరికే చేరాలి
ఈ లోకాన నేనొక భాటసారి ఈ జీవితమే ఒక
ప్రయాణము
తెరువుమయా తెరువుమయా నా హృదయ
నేత్రములు
ఎక్కడికి నే వెళ్ళుచున్నానో
ఎరిగించు నా స్వామి
మట్టి నుండి వచ్చిన ఈ శరీరము మట్టి లోనే కలవాలి
స్వామి నీవిచ్చిన ఈ ఆత్మా తిరిగి నీ చెంతకు చేరాలి

2. లోకమంత సంపాదించి ఆత్మను కోల్పోయిన లాభం
ఏమున్నది
ఒక్కరోజు ప్రభు ముందు నిలబడి నే ఏం జవాబు
ఇవ్వాలి
మోక్షమా నరకమా నే నిప్పుడే నిర్ణయం చేయాలి
ఆత్మకు బదులుగా ఏమివ్వగలను
ఎరిగించు నా స్వామి

మట్టి నుండి వచ్చిన ఈ శరీరము మట్టి లోనే కలవాలి
స్వామి నీవిచ్చిన ఈ ఆత్మా తిరిగి నీ చెంతకు చేరాలి